క్లుప్తంగా

ఎన్‌ఎస్‌యూఐ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఎన్‌ఎస్ యూఐ నూతన కమిటీని సోమవారం గ్రామంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేణిగుంట్ల మహేష్, ఉపాధ్యక్షులుగా కోటమర్తి శ్రీకాంత్, బూడిద అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవరకొండ సందీప్, ప్రధాన కార్యదర్శిగా మామిడి ప్రశాంత్, కార్యదర్శిగా నిమ్మల రవీందర్, కోశాధికారిగా రేగటి సురేష్, సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా మేడబోయిన పవన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, బింగి కృష్ణమూర్తి, తాటిపాముల జలంధర్, మామిడి రాజు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్నివర్గాలకు న్యాయం


తుంగతుర్తి : రావులపల్లిలో మాట్లాడుతున్న కడియం రామచంద్రయ్య

తుంగతుర్తి : బీజేపీతోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తుంగతుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం ఏనుకుంట తండా, మానపురం, రావులపల్లి, రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండా, గొట్టిపర్తి, బాపనిబాయి తండాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. గత 10ఏళ్ల నుంచి బీఆర్‌ఎస్ ప్రజల సొమ్మును దోచుకుంటుందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాయం ఝాన్సీరెడ్డి, గాజుల మహేందర్, సాయిబాబ, కంచర్ల నర్సింహారెడ్డి, అంజయ్య, దీన్‌దయాళ్, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కార్యకర్తల అభీష్టం మేరకే నిర్ణయం

తిరుమలగిరి : కార్యకర్తల అభీష్టం మేరకే నిర్ణయం తీసుకుంటానని కాంగ్రెస్ నాయకుడు భాషపంగు భాస్కర్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం పదవులు ఉన్నా లేకున్నా పని చేస్తానని తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకే నామినేషన్ దాఖలు చేశానని, వారి అభిప్రాయం మేరకే ఉపసంహరించుకుంటానని అన్నారు. వారు బరిలో ఉండమంటే నిలవడానికి కూడా సిద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో పత్తెపురం విజయ్, రెహమాన్‌అలీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న దాత

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ఆతుకూరి శ్రీను గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన ఎంపీటీసీ వేములపల్లి వాసు దేవరావు సహకారంతో ఎల్కపల్లి సుధాకర్ సోమవారం మృతుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, గోగుల ఈదయ్య, అంజయ్య, సైదులు, శ్రీనివాస్, భిక్షం, వెంకన్న పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి షేక్ మస్తాన్ దశదిన కర్మ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మస్తాన్ కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులకు మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులు సోమవారం రూ.55 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థికసాయం చేసేందుకు సహకరించిన మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జక్కుల వెంకయ్య, మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు తన్నీరు మల్లికార్జున్, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్, తేజావత్ రవినాయక్, పుల్లయ్య, కాశయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, రవి, కిరణ్, రాము, పిచ్చయ్య, బ్రహ్మారెడ్డి, శంబయ్య, ఉమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇరవై రెండు నామినేషన్ల తిరస్కరణ

- సూర్యాపేటలో తిరస్కరణకు గురైనవి పది
- తుంగతుర్తిలో పన్నెండు

భానుపురి : సూర్యాపేట ఆర్వో పరిధిలో సోమవారం నామినేషన్ల పరిశీలన జరిగింది. ఈ ప్రక్రియలో పదిమంది అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు గాను 42 మంది అభ్యర్థులు 81 సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా నామినేషన్ల తిరస్కరణ అనంతరం 32 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వీరబ్రహ్మాచారి తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. నామినేషన్లు తిరస్కరణకు గురైన వారిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన రవికుమార్, స్వతంత్ర అభ్యర్థులు సుంకరి లితేష్, షేక్ మగ్గం, తలారి సతీష్, ఆదిమల్ల ప్రమోద్, నారాయణ దాసు నరసింహ చారి, కొండ విజయ సుందర్, పెరుమళ్ల వెంకన్న, మీసాల ప్రశాంత్, ఎస్.మంజులరెడ్డి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బాల కిషన్ ముండా పాల్గొన్నారు.

24 గంటల పాటు కాల్ సెంటర్..

సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికలకు పరిశీలకుడిగా బాలకిషన్ ముండా, వ్యయ పరిశీలకుడిగా విజయ్ నెట్కె నియమితులైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రహ్మాచారి తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన ఫిర్యాదులను 8019224583 నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. అంతేకాకుండా సూర్యాపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో 24 గంటల కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 08684223254 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పన్నెండు నామినేషన్ల తిరస్కరణ

తిరుమలగిరి : తుంగతుర్తి ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నామినేషన్ల స్క్రూటీని కార్యక్రమాన్ని చేపట్టారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 33 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా అందులో 12 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. 21 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలియజేశారు. తిరస్కరణకు గురైన వారిలో కొండేటి మల్లయ్య (కాంగ్రెస్), మోత్కుపల్లి నర్సింహులు (కాంగ్రెస్), వడ్డేపల్లి రవి (కాంగ్రెస్), ఇటికాల సతీష్ (దళిత బహుజన పార్టీ), నోముల కిరణ్‌కుమార్ (తెలంగాణ రిపబ్లికన్ పార్టీ), పందిరి కృష్ణ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), అన్నెపర్తి జ్ఞానసుందర్ (ఇండిపెండెంట్), ఊడుగు సిద్ధార్థ (ఇండిపెండెంట్), జి.సంజీవ (ఇండిపెండెంట్), కొమ్ము జోహార్ (ఇండిపెండెంట్), రెడ్డిమల్ల సృజన (ఇండిపెండెంట్), శాగంటి రాములు (ఇండిపెండెంట్) ఉన్నారు.


సూర్యాపేట ఆర్వో కార్యాలయంలో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

పేటలో అభివృద్ధికి పట్టం కట్టాలి

- మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : సూర్యాపేట ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని సూర్యాపేట నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కోటినాయక్ తండాలో సోమవారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజలను భయాందోళనకు గురి చేసే నాయకులకు సూర్యాపేట నియోజకవర్గంలో స్థానం లేదని, అభివృద్ధికి హారతులు ఇచ్చే ప్రజలు ఉన్నారని అన్నారు. అరాచకాలు చేసే వారిని, భూములు ఆక్రమించి బెదిరింపులకు పాల్పడే వారిని సూర్యాపేట ప్రజలు తరిమికొట్టాలన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు, నాలుగు వందలకే గ్యాస్ ఇస్తామని, వెయ్యి ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం, ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, చివ్వెంల జెడ్పీటీసీ సంజీవ నాయక్, కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, నర్సింహారావు, కృష్ణా రెడ్డి, సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ రవీందర్, మల్సూర్, రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే పండుగలా వ్యవసాయం

సూర్యాపేట : కేసీఆర్ పాలనలోనే వ్యవసాయం పండుగలా మారిందని మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. సోమవారం పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎవరి పాలనలో సూర్యాపేట అభివృద్ధి జరిగిందో, అభివృద్ధి చేసింది ఎవరో ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. 2014లో కారు గుర్తుకు ఓటేసి జగదీష్ రెడ్డిని గెలిపిస్తే వేల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తాగునీరు, ట్యాంక్ బండ్, మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రహదారుల నిర్మాణం వంటి ఎన్నో పనులు జరిగాయని అన్నారు. అభివృద్ధి కోసం మరోసారి కారు గుర్తుకు ఓటేసి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.


ప్రచారంలో మాట్లాడుతున్న జగదీష్‌రెడ్డి

అభివృద్ధిని చూసి ఓటేయండి

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్

అడ్డగూడూరు : తొమ్మిదిన్నరేళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని డి.రేపాక, కంచనపల్లి, బొడ్డుగూడెం, చిర్రగూడూరు, కోటమర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ మూడు గంటల కరెంటు ఇస్తారన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సత్యం గౌడ్, కంచర్ల చలపతి రెడ్డి, వెంపల్ల నర్సిరెడ్డి, సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, కుకునూరి వెంకట్ రెడ్డి, పాశం విష్ణువర్ధన్‌రావు, కన్నెబోయిన వీరస్వామి, ఎల్లంల వీరస్వామి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కిషోర్ గెలుపు కోసం ప్రచారం

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని కోరుతూ సోమవారం పర్సాయపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పందిరి యుగంధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, ఎంపీటీసీ గీతాసురేష్, మిర్యాల వెంకన్న, తొట్టె లింగయ్య, పుప్పాల ప్రభాకర్, సుధాకర్, కృష్ణ, మహంకాళి, శ్రీను, వీరయ్య, నర్సయ్య, హరీష్, చిట్టిబాబు, సైదులు, సైదా, లింగస్వామి, నెహ్రూ, వీరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.


అడ్డగూడూరు : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్


అర్వపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు


తిరుమలగిరిలో..

కొనుగోలు కేంద్రాల పరిశీలన

అర్వపల్లి : రైతులు ధాన్యంలో 17శాతం లోపు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తేవాలని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం, జ్యోతులనగర్, కుంచమర్తి, కొమ్మాల, కోడూరు గ్రామాల్లో సోమవారం పీఏసీఎస్, సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మాయ మాటలతో మోసం


నెమ్మికల్‌లో మాట్లాడుతున్న సంకినేని

ఆత్మకూర్ (ఎస్) : మాయ మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మంగళితండా, వీర్యానాయక్ తండా, నెమ్మికల్, కోటపహాడ్, తుమ్మలపెన్‌పహాడ్, దాచారం, నసీంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఒక్కసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి పాటి కరుణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పందిరి మాధవరెడ్డి, దండ వెంకటరెడ్డి, మాదగోని గిరి, తుడి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల నుంచి సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో కందుల శ్రీనివాస్, భానోతు శ్రీనివాస్, బిట్టు సతీష్, పరశురాములు, నరేష్, వీరబాబు, సైదులు, మంగ్తా, వెంకన్న, నాగేష్, సందీప్, రవి, లింగ పాల్గొన్నారు.

సూర్యాపేటలో బీజేపీ గెలుపు ఖాయం

దురాజ్‌పల్లి : సూర్యాపేట నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు గెలుపు ఖాయమని సంకినేని లక్ష్మి అన్నారు. సోమవారం పట్టణంలోని 38వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పలస మహాలక్ష్మి, జిల్లా నాయకురాలు పోలోజు మౌనిక, దోసకాయల మౌనిక, తుక్కాని జ్యోతి, శివ తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డికే అత్యధిక మెజార్టీ అందించాలి

సూర్యాపేట : సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని సూర్యాపేట నియోజకవర్గ ప్రజలందరూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట న్యాయవాదులు కోరారు. గత నాలుగు రోజులుగా సూర్యాపేట పట్టణంలో వారు స్వచ్ఛందంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రచారంలో బీఆర్‌ఎస్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ్రాల అశోక్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తల్లమళ్ల హసేన్, రేగటి లింగయ్యగౌడ్, పిట్టల వెంకటేశ్వర్లు, మోదుగు వెంకట్‌రెడ్డి, దొంతరబోయిన నారాయణ, డాకా శ్రీనివాస్, కంచుకోముల వెంకట్, హనుమాన్, తండు సైదులు, బీఆర్‌ఎస్ సెక్రటరీ లతీఫ్, రాచకొండ యాదగిరి, తాళ్లపల్లి సత్యనారాయణ, రేగటి శంకరయ్య, తోగిటి మురళి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న న్యాయవాదులు

బీఆర్‌ఎస్‌కు హమాలీల మద్దతు

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీలోని దిగుమతి హమాలీ సంఘానికి చెందిన 500 కుటుంబాలు సోమవారం బీఆర్‌ఎస్‌కు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా హమాలీ సంఘం నేత రాజు, సైదులు, భూపాల్ మాట్లాడారు. 2014కు ముందు సరైన ఉపాధి లేక పస్తులు ఉన్న తమకు జగదీష్ రెడ్డి వచ్చాకే చేతినిండా పని దొరుకుతుందని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధితో ఒక్కో హమాలీకి రోజుకు రూ.1500 నుంచి రూ.2000 వరకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ హమాలీ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో హమాలీ సంఘం భవనాన్ని విస్తరిస్తామని, కార్మిక చట్టాల ప్రకారం అన్ని సదుపాయాలు వర్తింపజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, బీఆర్టీయూ జిల్లా నాయకులు గురూజీ, కార్మిక సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, దిగుమతి హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, అమరేందర్‌రెడ్డి, హఫీజ్, రాపాక సోమేష్, సుధాకర్, జెట్టి మురళి, దామోదర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తొడుసు లింగయ్య వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సీపీఐ (ఎంఎల్) సీనియర్ నాయకులు కొడారి సతీష్ యాదవ్, కాసం కలింగం యాదవ్, కాసం రాములు యాదవ్, భూషబోయిన కిష్టయ్య యాదవ్, ఆవుల కలింగం యాదవ్, తొడుసు లింగస్వామి యాదవ్, కాసం యాకస్వామి యాదవ్, కాసం సందీప్ యాదవ్, వేర్పుల కలింగం యాదవ్, వేర్పుల మధు యాదవ్, ఏషబోయిన సుధీర్ యాదవ్, అనంతోజు సతీష్, అనంతోజు శివ, నర్సిగ వాసు, నర్సిగ లింగయ్య, భయ్యం మహేష్ యాదవ్, కుమారస్వామి యాదవ్ ఉన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్, అల్లునూరు, నూతనకల్ గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు చెందిన దాదాపు 300మంది సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సహజ వనరులను దోచుకొని వేల కోట్లకు పడగలెత్తిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల పద్మరాములు, పసుల రవియాదవ్, అవిలేను నాగిరెడ్డి, కొలిచల్మ సోమలింగం, అనంతుల నాగలింగంల ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, గుర్రం సత్యనారాయణగౌడ్, కళ్లెం కృష్ణారెడ్డి, లింగాల రామచంద్రు, బంటు బద్రి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బొల్లం పెద్ద మల్లయ్య, నగేష్, ఎల్లంల మధు, బైరిక నరేష్, పర్రెపాటి కిరణ్, బూడిద యోగి, రాజేష్‌తో పాటు కొంతమంది పార్టీలో చేరగా వారికి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, మామిడి సత్యనారాయణ, నర్సింగ కృష్ణమూర్తి, ఎల్లంల కొమిరెల్లి, బింగి కృష్ణమూర్తి, తాటిపాముల జలంధర్, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

భానుపురి : రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరబోతోందని సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఖాళీ స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు, ఇళ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి మహిళకు నెలకు రూ.2500, ప్రతి ఇంటికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని.. ఇది సోనియమ్మ మాట అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పార్టీ నాయకులకే తప్ప సామాన్య ప్రజలకు ఎలాంటి లబ్ధి జరగలేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబంలో బంధి అయిందని అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ ఎల్గురి అలివేలు చంటిబాబు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి రాజా నివాసంలో శనగాని రాంబాబు, నేరెళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దామని, కార్యకర్తలంతా కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు.


సూర్యాపేటలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

మునగాల : హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో గ్రంథ పాలకుడిగా విధులు నిర్వర్తిస్తున్న రేపాల గ్రామానికి చెందిన డా.సోమపంగు ముత్యాలయ్య సోమవారం ఆ గ్రామపంచాయతీకి డా.బీఆర్.అంబేద్కర్ బహూకరించారు. ఆ చిత్రపటాన్ని సర్పంచ్ పల్లి రమణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సొంపంగు నాగరాజు, సీపీఎం నాయకులు తుమ్మ సతీష్, రావులపెంట రమేష్, కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డి చిట్యాల మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జిల్లేపల్లి వీరస్వామి, ఎర్ర ముత్తయ్య, చీమ ప్రశాంత్, క్రాంతి, సాయి, తిరపయ్య పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు


సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : రాష్ట్రంలోని తొలి సూర్యక్షేత్రమైన తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, కర్నాటి నాగేశ్వర్‌రావు, కక్కిరేణి చంద్రశేఖర్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు


అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుతో నిర్వాహకులు

కోదాడఅర్బన్ : జాతీయ విద్యా దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా కోదాడలోని కేఆర్‌ఆర్ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుంచి 12 జట్లు పోటీపడగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ హుజూర్‌నగర్ జట్టు ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో రన్నర్‌గా గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్ చిలుకూరు గెలుపొందినట్లు నిర్వాహకుడు కొత్తపల్లి సురేష్ తెలిపారు.

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చివ్వెంల : ఆశ్వయుజ మాసం, స్వాతి నక్షత్రం సందర్భంగా ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం కృష్ణకుమార్, బంధకవి క్రిష్ణమోహన్, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

భానుపురి : పట్టణంలోని హోప్ స్వచ్ఛంద సేవా సమితి కార్యాలయంలో హోప్, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద వెంకన్న అధ్యక్షతన ప్రజాకవి కాళోజీ నారాయణరావు 21వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవి, సామాజిక కార్యకర్త హమీద్ ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భానుపురి సాహితీ వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి, కార్టూనిస్టు ఆనందరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు తన్నీరు ప్రమీల, ఎమ్మార్పీఎస్ నాయకులు గ్యార కనకయ్య, నజీర్, తలారి కిరిటి యాదవ్, కన్నె ఉపేందర్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

'మాదిగలను మళ్లీ మోసం చేసేందుకు కుట్ర'


మాట్లాడుతున్న ఉపేందర్

పెన్‌పహాడ్ : ఎన్నికల్లో మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చి రెండోసారి మాదిగలను మోసం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని టీఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ కత్తి ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడారు. 2018లో అధికారంలోకి వస్తే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన మోదీ.. హామీని నెరవేర్చలేదని అన్నారు. మళ్లీ ఇప్పుడు మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఉపేందర్, కత్తి రవీందర్, ఒగ్గు వీరయ్య, రాజు, ఆరె ప్రభాకర్, ఒగ్గు రాజు, మాతంగి వెంకన్న, శ్రీను, గోపి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.